Sagar BoreWells
Ph: 7981075683, 9652246869
Pro. M. Rameshbabu
Mangalagiri


# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):20 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ. 2.00 సోమవారం05-ఆదివారం11,ఏప్రిల్ 2021


## సీఎం జగన్‌కు రుణపడి ఉన్నాం

### టీటీడీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు

తిరుమల: అర్చకులకు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని టీటీడీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు అన్నారు. ధర్మానికి హాని కలిగినప్పుడు భగవంతుడు అవతరిస్తారన్నారు. భగవంతుని ఆశీస్సులతో సీఎం వైఎస్ జగన్ ధర్మాన్ని నిలబెట్టారన్నారు. సీఎం జగన్ పాలన దిగ్విజయంగా సాగాలని స్వామివారిని కోరుకుంటున్నారు. సీఎం జగన్‌కు తాము ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. దేవాలయాలకు పునర్ వైభవం వైఎస్ జగన్ ద్వారా వస్తుందనే నమ్మకం కలిగిందని రమణ దీక్షితులు అన్నారు.

# రేపటి భారత ప్రధాన న్యాయమూర్తి గౌరవ యన్.వి.రమణ నేపథ్యం





ఏరాసు అయ్యపు రెడ్డి (ఫైల్ ఫోటో)

- రేపటి భారత ప్రధాన న్యాయమూర్తి గౌరవ యన్.వి.రమణ నేపథ్యం
- న్యాయ వ్యవస్థలో 4 దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణం

**రాజధాని వార్తలు,డెస్క్:** ఏరాసు అయ్యప్ప రెడ్డి, ఉమ్మడి ఏపీ లో, న్యాయ వాద వృత్తిలో ఆయనదొక మహాప్రస్థానం. రాజకీయాల్లో కూడా. ఆయన ఒక కవి కూడా. నిన్న మొన్నటి వరకు రాజకీయాలను శాసించిన ఎంతోమంది ఆయన కక్షిదారులు. ఆయన ఎవరో కాదు కీర్తిశేషులు ఏరాసు అయ్యప్ప రెడ్డి గారు. అనేకమార్లు భిన్న నియోజకవరాగాల్లో నుండి శాసనసభకు వెళ్లారు. ఒక మాజీ ముఖ్యమంత్రి పై నంద్యాల పార్లమెంటు లోక్సభ స్థానం నుంచి గెలుపొందారు తెలుగు దేశం పార్టీ నుండి. స్వర్గీయ నందమూరి తారక రామారావు, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, ఇంకా ఎంతోమంది గొప్ప నాయకులకు అత్యంత స్నేహితులు, సన్నిహితులు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టంగుటూరి అంజయ్య క్యాబినెట్ లో ఆయన న్యాయశాఖ మంత్రి. ఆయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న వారి జూనియర్ మాన్యులు డీకే సమరసింహా రెడ్డి కూడా న్యాయశాఖ మంత్రి పదవిని అలంకరించారు. ఉమ్మడి రాష్ట్ర క్యాబినెట్లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న మంత్రివర్గంలో వారి కుమారుడు ఏరాసు ప్రతాపరెడ్డి సమైక్యాంధ్రప్రదేశ్ కు చివరి

మిగతా 2 లో

# ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. "విశ్వాసం, ప్రేరణ గొప్ప శక్తిగా మారి నడిపించే శుభదినం ఇది.. నిర్మలమైన దైవకృప అందరిపై ప్రసరించాలని కోరుకుంటున్నాను. హ్యాపీ ఈస్టర్" అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం జగన్ ట్వీటర్‌లో తెలియజేశారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు..

3 లో




# రాజధాని వార్తలు

కలం

## రాజధాని అమరావతి రైతుల ప్లాట్ల అభివృద్ధి ఎప్పుడు !?

రాజధాని అమరావతి నిర్మాణానికి దాదాపు 33 వేల ఎకరాలు భూమిని భూ సమీకరణ పథకంలో ఏపీ ప్రభుత్వానికి రైతులు ఇచ్చారు. అప్పటి ప్రభుత్వం రాజధాని అమరావతి కి కావలసిన మౌలిక సదుపాయాలు, భవనాలతో పాటు భూమిని ఇచ్చినందుకు 3 సంవత్సారాలలో అభివృద్ధి చెందిన ప్లాట్లను ఇస్తామని వాగ్దానం చేసింది. ప్లాట్ల అభివృద్ధి అంటే రోడ్లు, మంచినీరు,కరెంటు, డ్రైనేజీ, ఇంటర్నెట్ మొదలైన మౌలిక సదుపాయాలు అంతర్జాతీయ స్థాయిలో చేస్తామని నమ్మబలికింది. ప్లాట్లను మాత్రమే పేపర్ మీద చూపించింది. ప్లాట్ల అభివృద్ధిని మరచింది. అదేమంటే సమయం సరిపోలేదని, భూసమీకరణకు చాల సమయం పట్టిందని, నిధులు లేవని, ప్లానింగ్ లో జాప్యమైందని, కోర్ట్ కేసులని మరెన్నో కారణాలను గత ప్రభుత్వ నాయకులూ, అధికారులు సైతం సాకులు చెప్పారు. వాస్తవానికి భూసమీకరణతో పాటు సమాంతరంగా రైతుల ప్లాట్ల అభివృద్ధి మొదలుపెట్టినయితే కొంతవరకైనా ప్లాట్ల అభివృద్ధి జరిగి ఉండేది. ఒక గ్రామంలో ప్లాట్ల అభివృద్ధి మొదలుపెట్టి ఆపేసారు. ఎందుకోమరి గత ప్రభుత్వ పాలకులు, అధికారులు చెప్పాలి? వారిదే ఆ బాధ్యత.

ఐతే భూసమీకరణలో రైతుల వద్ద భూమిని తీసుకున్న తరువాత వారిని, వారికిచ్చిన వాగ్ధానాలను తుంగలో తొక్కారు. మరోవైపు కార్పొరేట్ సంస్థల చుట్టూ ప్రదక్షిణాలు చేసి వారికీ భూమిని ఇస్తామని కొన్ని వాణిజ్య ,విద్యా సంస్థలను రాజధాని ప్రాంతానికి తీసుకు రావటంలో గత ప్రభుత్వం సఫలీకృతమైందని చెప్పాలి. ఆదిశగా వచ్చినవే యస్ఆర్యమ్, విట్ విశ్వవిద్యాలయాలు, యన్ఐయఫ్టి. ఇక ప్రభుత్వ రంగంలో ప్రభుత్వానికి కావలసిన భవన సముదాయాన్ని నిర్మించారు. వాటిని తాత్కాలిక భావనాలుగా అసెంబ్లీ , సచివాలయం లను పరిగణించారు. హైకోర్టు జడ్జిల విల్లాల నిర్మాణాలు మొదలు పెట్టారు. అలాగే యమ్మెల్ఏ, ఐ ఏయస్ అధికార్ల భవనాల నిర్మాణం దాదాపు 70 శాతానికి పైగా పూర్తీ చేసారు. మరికొన్ని భవనాల నిర్మాణాలను కింది స్థాయి ఉద్యోగుల కొరకు మొదలుపెట్టి మధ్యలోనే ఆపేసారు. ఇక 2019లో ప్రజలు వైస్సార్సీపీ కి బ్రహ్మరధం పట్టారు. రాజధాని అమరావతి ప్రాంతంలో కూడా వైస్సార్సీపీ పార్టీ యంయల్యే ను గెలిపించారు. తరువాత 2019 డిసెంబర్లో వైస్సార్సీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు మూడు రాజధానులు పెట్టాలని తలంచింది. కార్యనిర్వాహక రాజధాని విశాఖలో, శాసన రాజధాని అమరావతిలో, న్యాయ రాజధాని కర్నూల్ కు తరలించాలని నిర్ణయించారు. అంటే ఏపీ కు ఒకే రాజధాని ఉండదు !? (న్యాయస్థానంలో వ్యాజ్యం నడుస్తోంది) ఇదే రాజధాని రైతులకు శాపంగా మారిందని స్థానిక రైతులు వాపోతున్నారు. ఎందుకంటే తమకు వచ్చిన ప్లాట్లను అభివృద్ధి చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం ప్లాట్ల అభివృద్ధి చేస్తామంటున్నారు. కానీ ఒక సమగ్ర ప్రణాళిక ప్రకటించలేదు. ప్రణాళికతో పాటు, ప్రణాళిక అమలు ఎప్పుడు, ఎలా, ఎవరు చేస్తారో చెప్పలేదు. 2020 ఆగష్టు నుండి ఎదో ఒక మంత్రి రాజధాని ప్రాంతంలో పర్యటించటం ప్రచార మాధ్యమాల ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి చేస్తామని, నిజంగా భూమి ఇచ్చిన రైతులకు అన్యాయం చేయమని పదే పదే చెప్తున్నారు. కార్యాచరణలో పెట్టి త్వరగా ఏమి చేయదలచారో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వానిదే. స్థానిక రైతులు తమ భూములు వెనక్కి తీసుకోవాలని తలంచితే ప్రభుత్వానికి మరో పెద్ద సమస్యగా మారొచ్చు. అదే జరిగితే రైతులు ఇచ్చిన భూములకు అతిపెద్ద నష్టపరిహారం ఇవ్వవలసి ఉంటుంది. గత ప్రభుత్వం ఉచితంగా భూమిని పొందింది. (కేవలం కౌలు, చిన్న ప్లాట్ల తోనే రైతులు సరి పెట్టుకున్నారు). కాబట్టి రాజధాని అమరావతి లో రైతుల ప్లాట్ల అభివృద్ధి ప్రణాళికలను ప్రకటించి, అమలు దిశగా ప్రభుత్వం తొందరగా చర్యలు తీసుకుంటుంటే ప్రజలు, స్థానిక రైతులు హర్షిస్తారు.



P.Hussain Khan, M.Sc. NRI Returned
Editor & Publisher - Rajadhani Vartalu
Founder : Vastitude Media Pvt. Ltd.
facebook.com/rajadhanivartaludaily
youtube.com/rajadhanivartalu
rajadhanivartalu.com
rajadhanivartalu@gmail.com
Ph: 9440662699

## పవన్ అజ్ఞాతవాసే కాదు.. అజ్ఞానవాసి కూడా...

### - మంత్రి పేర్ని నాని



తాడేపల్లి: పవన్ కల్యాణ్ అద్దె మైక్‌లా తయారయ్యారని మంత్రి పేర్ని నాని ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "2014లో బీజేపీకి.. తర్వాత టీడీపీకి ఓటు వేయాలని పవన్ అన్నారు. దక్షిణాదికి ఉత్తరాది వాళ్లు అన్యాయం చేస్తున్నారని పవన్ రంకెలేశారు. పాచిపోయిన లడ్డూను పవన్ తుడుచుకుని తింటున్నారా" అంటూ మంత్రి ప్రశ్నించారు. వెంకన్న స్వామి ఎవరికి శిక్ష వేశారు? పవన్‌కు గుండు కొట్టిందెవరు? గత ప్రభుత్వ హయాంలో ఆలయాలను ధ్వంసం చేస్తే పవన్ ఎందుకు ప్రశ్నించలేదని పేర్ని నాని దుయ్యబట్టారు.

"పవన్‌కల్యాణ్ అజ్ఞాతవాసే కాదు.. అజ్ఞానవాసి కూడా. పవన్‌కల్యాణ్ నిబద్ధత లేని నాయకుడు. కాపులపై గత ప్రభుత్వం కేసులు పెడితే పవన్ ఎందుకు మాట్లాడలేదు?. చిరంజీవి తమ్ముడిగానే పవన్‌కు గుర్తింపు వచ్చింది. బీజేపీతో పవన్ కలిసే ఉన్నారు కదా హోదాపై ఎందుకు నిలదీయడంలేదు. విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి పవన్ ఎందుకు మాట్లాడటం లేదు. అంతర్వేది రథం ఘటనలో బీజేపీ ఎందుకు సీబీఐ విచారణకు ఒప్పుకోలేదు? రథాలు దగ్ధం చేయడంలో బీజేపీ పాత్ర ఉందని.. పవన్‌కల్యాణ్ మాటలతో అనుమానం కలుగుతోందని మంత్రి పేర్ని నాని అన్నారు.

## ఆలయాలను కూల్చిన నీచుడు చంద్రబాబు



**బీజేపీని వ్యతిరేకించిన వ్యక్తే.. ఆ పార్టీకి మద్దతు తెలపడం శోచనీయం**

**ప్రతిపక్షాల నీచ పనులకు భగవంతుడే శిక్ష వేస్తాడు**

**వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజం**

తిరుపతి: అధికారంలో ఉన్నప్పుడు ఆలయాలను కూల్చిన నీచ చరిత్ర చంద్రబాబుదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడుల వెనుక టీడీపీ కార్యకర్తలు ఉన్నారని అందరికీ తెలుసన్నారు. తిరుపతిలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేసే నీచ సంస్కృతికి ప్రతిపక్షాలు దిగజారాయన్నారు. గతంలో బీజేపీని విమర్శించిన పవన్ కల్యాణ్.. ప్రస్తుతం ఆ పార్టీకే మద్దతు తెలపడం, ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం శోచనీయమన్నారు.

మత ప్రేరేపణలతో అధికార వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించాలని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నామని ఎమ్మెల్యే భూమన మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడకుండా దేవుణ్ని అస్త్రంగా చేసుకుంటున్నారని, భగవంతుడిపై విశ్వాసం ఉన్నవారు ఇలాంటి వ్యాఖ్యలు చేయరన్నారు. దేవుణ్ని రాజకీయ వనరుగా మార్చుకున్నవారే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తారని మండిపడ్డారు. ప్రతిపక్షాల నీచ రాజకీయాలకు దేవుడే శిక్ష వేస్తాడన్నారు.

## వాలంటీర్‌పై జేసీ ప్రభాకర్‌రెడ్డి దౌర్జన్యం

అనంతపురం: వాలంటీర్‌పై తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి దౌర్జన్యానికి దిగారు. ఎన్నికల్లో వాలంటీర్ హరికుమార్ తనకు సహకరించలేదనే కారణంతో జేసీ కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు. ఇంటిని కూల్చేస్తానంటూ వాలంటీర్‌ను జేసీ ప్రభాకర్ రెడ్డి బెదిరించారు. జేసీ ఆదేశాలతో వాలంటీర్ ఇంట్లోని మోటార్‌ను ఆయన అనుచరులు లాక్కెళ్లారు. బాధితుడు పోలీసులను ఆశ్రయించగా, విచారణ చేపట్టారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓటుకు నోటు తీసుకున్నవారు తనను ప్రశ్నించొద్దంటూ జేసీ హుకుం జారీ చేశారు.

RAJADHANIVARTYALU.COM

## కుప్పం టీడీపీలో ముసలం..

**చంద్రబాబు తీరుపై నేతల ఆగ్రహావేశాలు**

**జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల బహిష్కరణపై మండిపాటు**

**నిరసనగా పార్టీకి ఐదుగురు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థుల రాజీనామా**

చిత్తూరు: కుప్పం టీడీపీలో ముసలం పుట్టింది. చంద్రబాబు తీరుపై నేతలు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల బహిష్కరణపై మండిపడుతున్నారు. చంద్రబాబు నిర్ణయానికి నిరసనగా పార్టీకి ఐదుగురు టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థులు రాజీనామా చేశారు. టీడీపీకి రాజీనామా చేసి వారు వైఎస్సార్‌సీపీలోకి చేరారు.

టీడీపీ అభ్యర్థులు,కార్యకర్తలు, డీలాపడ్డారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయంపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. 'మేం ఎన్నికల కోసమని లక్షల రూపాయలు ఖర్చుపెట్టాం. ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశాం. గెలిపించాలని ఏడాదిగా గ్రామాల్లో ప్రచారాలు చేస్తున్నాం. కానీ ఇప్పటికిప్పుడు ఎన్నికలు బహిష్కరించమంటే ఎలా..?. అధినేత నిర్ణయంతో నష్టపోయేదెవరు..? నామినేషన్లకు పెట్టిన డబ్బులు ఎవరిస్తారు..?' అంటూ కుప్పంలోని టీడీపీ అభ్యర్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## సంక్షేమ పాలనకు మరింత బలాన్ని చేకూర్చండి



ఉప ఎన్నికలో గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

చిత్తూరు జిల్లా పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

నెల్లూరు: సంక్షేమాన్ని ప్రతి గడపకూ చేర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే రాష్ట్ర ప్రజానీకమంతా ఉందని, 22 నెలల పాలనలోనే దేశంలోనే తిరుగులేని ముఖ్యమంత్రిగా పేరుప్రతిష్టలు పొందారని చిత్తూరు జిల్లా వైయస్ఆర్ సీపీ వ్యవహారాల ఇన్‌చార్జ్, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. తిరుపతి ఉప ఎన్నికలో వైయస్ఆర్ సీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని అత్యధిక మెజార్టీతో గెలిపించి.. సంక్షేమ పాలనకు మరింత బలాన్ని చేర్చాలని కోరారు. నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలో చిల్లకూరు మండలంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ చక్రవర్తి, ఎమ్మెల్యేలు వరప్రసాద్, తోపుదుర్తి ప్రకాష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. నిరంతరంగా సంక్షేమ పథకాలు అమలు చేయడం సీఎం వైయస్ జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు. పంచాయతీ, మున్సిపాలిటీల్లో చూపిన ఆధరణ కంటే మరింతగా తిరుపతి ఉప ఎన్నికలో అత్యధిక మెజారిటీతో గురుమూర్తిని గెలిపించాలని ప్రజలను కోరారు.

## రేపటి భారత ప్రధాన న్యాయమూర్తి గౌరవ యన్.వి.రమణ నేపథ్యం

1వ పేజీ తరువాయి

న్యాయశాఖ మంత్రి.

ఆ విధంగా ముగ్గురు న్యాయ శాఖా మాత్యులకు వారి ఇల్లు నెలవు. ఈ దేశంలో న్యాయవ్యవస్థలో ని అత్యున్నత స్థానమైన భారత ప్రధాన న్యాయమూర్తి పదవికి కాబోయే మన కృష్ణాజిల్లా వాసి నూతలపాటి వెంకట రమణ వారి శిష్యులే, అలాగే జస్టిస్ వెంకట రమణ కు గురువు గారి పట్ల అమిత భక్తి ప్రపత్తులు. జస్టిస్ స్వరూప రెడ్డి, జస్టిస్ కేజీ శంకర్ కూడా వారి శిష్యులే. కీ. శే. అయ్యపురెడ్డి గారు పరమ పదించిన సమయంలో వారి శిష్యులు ముగ్గురు హైకోర్ట్ న్యాయమూర్తులుగా ఉండటం ఒక అరుదైన సంఘటన (జస్టిస్ నూతలపాటి వెంకట రమణ, జస్టిస్ స్వరూప రెడ్డి, జస్టిస్ కేజీ శంకర్). అటువంటి ఒక గొప్ప మనిషి కీర్తిశేషులు అయ్యప్ప రెడ్డి గారి శిష్యుడుగా కాబోయే ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ ఎన్నో గొప్ప తీర్పులు ఇస్తారని, ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఈ దేశ స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయవ్యవస్థ కిరీటంలో ఒక కలికితురాయిగా నిలుస్తారని, ఎంతోమంది పరిచయమున్న న్యాయవాదుల నమ్మకం. ప్రముఖ హైకోర్ట్ న్యాయవాది కీ. శే. వీరా రెడ్డి గారు, ప్రముఖ న్యాయవాది సి బి రామ్మోహన్ రెడ్డి, మాజీ ప్రభుత్వ న్యాయవాది కె రాజన్న , ఏపీ హిందూ దేవాదయ, ధర్మదాయ శాఖ లో ఉన్నత అధికారి గా పదవి విరమణ చేసిన శంకర్ రెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది డి యస్ యన్ వి ప్రసాద్ బాబు, గుంటూరు జిల్లా కు చెందిన ప్రముఖ న్యాయవాది స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ సి బి యస్ యం సుభాని, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రత్న ప్రభ, న్యాయవాది కె. విజయ్ కుమార్ రెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది డి యస్ యన్ వి ప్రసాద్ బాబు, ఏపీ హైకోర్ట్ సాధన పరిరక్షణ సమితి కన్వీనర్ ఇంకా ఎంతోమంది ప్రముఖులు కీ. శే. శ్రీ అయ్యపురెడ్డి గారి శిష్య గణమే.



డి కె సమార సింహ రెడ్డి



ఏరాసు ప్రతాప్ రెడ్డి



డి యస్ యన్ వి ప్రసాద్ బాబు

## జెడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలపై తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

అమరావతి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై హైకోర్టు విచారణ చేపట్టింది. వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. వర్ల రామయ్య పిటిషన్‌కు విచారణ అర్హత లేదని ప్రభుత్వ తరఫు లాయర్ పేర్కొన్నారు. వర్ల రామయ్య వ్యక్తిగతంగా పిటిషన్ వేశారని.. ఆయన ఎక్కడా పోటీచేయట్లేదని.. ఎన్నికలతో ఆయనకు సంబంధంలేదని ప్రభుత్వ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు.

"సుప్రీం ఆదేశాలను అమలు చేస్తూ ఎస్ఈసీ నోటిఫికేషన్ ఇచ్చింది. త్వరగా ఎన్నికలు పూర్తిచేసి ప్రజాసంక్షేమంపై ప్రభుత్వం దృష్టిపెడుతుంది. 4 వారాల ఎన్నికల నియమావళి కోడ్ ఉండాలని చట్టంలో ఎక్కడాలేదు. పిటిషనర్ కోరిన విధంగా ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇస్తే.. గతంలో ఇదే కోర్టు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఏకగ్రీవాలు ఆమోదిస్తూ జారీ చేసిన ఉత్తర్వులకు విఘాతం కలుగుతుంది.ఒకసారి ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత వారి ఎన్నికను రద్దు చేసే అధికారం ఎన్నికల పిటిషన్ ద్వారా సవాల్ చేస్తేనే రద్దు చేసే అవకాశం ఉందని" ప్రభుత్వ తరఫు న్యాయవాది పేర్కొన్నారు.

# తొలి దళిత ఉప ప్రధాని జగ్జీవన్ రామ్

- **ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ 103వ జయంతి సందర్భంగా**
- **జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర్య సమరయోధుడు**
- **సంఘ సంస్కర్త**
- **బీహార్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారు.**



భారత పార్లమెంట్ లో 40 ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారు. పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారు. విద్యావేత్తగా, మచ్చలేని నిస్వార్థ నాయకునిగా, కరువు కోరల్లో చిక్కిన భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగుల నేర్పరిచిన భారత దార్శనీకుడు. బ్రిటీష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను అధునీకీకరించే దిశగా అడుగులు వేసిన రైల్వే మంత్రిగా, కయ్యానికి కాలుదువ్విన శత్రువులను, చైనా, పాకిస్థాన్ సేనలను మట్టికరపించి భారతదేశానికి విజయాన్ని అందించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి యావత్ భారత్ ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా వున్నారు. దూరదృష్టితో దీర్ఘకాలిక ప్రణాళికారచనలో ఆయనకు సాటిరారన్న నాటి నాయకుల మాటలు అక్షర సత్యాలు. బీహార్ రాష్ట్రంలో షాబాద్ జిల్లాలోని చాందా గ్రామంలో శిబిరాం, బసంతీదేవి పుణ్యదంపతులకు 1908 ఏప్రియల్ 15న జన్మించారు. వీరిది దళిత కుంటుబం కావడంతో నాటి కుల సమాజపు అవమానాల్ని చదిచూశారు. నాటి అంటరాని తనమే జగ్జివన్ రామ్ ను సమతావాదిగా మార్చింది. నిరంతరం చైతన్యపూరిత ప్రసంగాలను వినడం, గాంధీజీ నాయకత్వంలో జరిగిన సంపూర్ణ స్వరాజ్య ఉద్యమాలన్ని నిశితంగా గమనించారు. విద్యార్థి దశ నుండే గాంధీజీ అహింసా వాదానికి ఆకర్షితులై 1930లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారు.

ఒక వైపు కులం అణిచివేతను అధిగమిస్తూనే భారత స్వాతంత్ర్య పోరాటంలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించి నాటి జాతీయ నాయకుల్ని సైతం సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. ఊరికి దూరంగా నెట్టివేయబడ్డ వాడల నుండి ఆత్మవిశ్వాసమనే ఆయుధంతో కులం పొరల్ని చేధించుకుంటూ రాజకీయాల్లో అంచలంచలుగా ఎదిగారు. 1935లో బ్రిటీష్ ప్రభుత్వం కల్పించిన పాలనాధికార అవకాశాన్ని అందిపుచ్చుకొని 27 ఏళ్ల వయసులోనే బీహార్ శాసనమండలి సభ్యునిగా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించి శాసనమండలి సభ్యునిగా, కేంద్రంలో వ్యవసాయ శాఖామంత్రిగా ఆహార శాఖామంత్రిగా, కార్మిక శాఖామంత్రిగా, ఉపాధి పునరావాస మంత్రిగా, రవాణా మంత్రిగా, తంతితపాలా, రైల్వే శాఖా మంత్రిగా ఇంకా కేబినేట్ హెదాల్లో పలు పదవులు అలంకరించి ఆ పదవులకు వన్నె తెచ్చిన జగ్జీవన్ రామ్ అఖండ భారతదేశానికి తొలి దళిత ఉపప్రధానిగా నిజాయితీ, అంకితభావా సేవా తత్పరతలే కవచాలుగా చేసుకొని ఆదర్శప్రాయుడయ్యారు. అర్ధ శతాబ్దం పైగా క్యాబినేట్ హెరాదాలో పలు పదువులు అలంకరించి మచ్చలేని నాయకుడుగా పేరొందిన అయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలి. ఘనమైన స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు జగ్జీవన్ రామ్ దార్శనీకత నేటి పాలకులకు లేకపోవడం దురదుష్టకరం.

నిస్వార్థ రాజకీయ సేవను అమలు చేయడంలో ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి ఒక అడుగు ముందుకేయడమే జీవితాన్ని దేశ సేవకే అంకితం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ ఆలోచనలు, ఆదర్శవంతమైన జీవితం చిరస్మరణీయమైనది. అతి పిన్న వయస్సులోనే నెహ్రూ తాత్కాలిక మంత్రివర్గంలో (1946)లో చేరి 'బేబి మినిస్టర్" గా పిలవబడ్డ జగ్జీవన్ రామ్ అనతికా లంలోనే తన పరిపాలనా దక్షత, ప్రజల పట్ల ఎనలేని ప్రేమ, నిస్వార్ధ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని దేశ నాయకు విగా గుర్తింపు పొందారు. ప్రత్యర్థులతో సైతం ఔరా అనిపించుకోగల్గిన రాజనీతిజ్ఞత, తర్కం, విషయ పరిజ్ఞానం అయన సొంతం. చట్ట సభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన బాబూ జగ్జీవన్ రామ్ మౌనం కూడా ఒక్కోసారి ఎదుటివారిని ఆలోచింప చేసింది. అనర్గక వాక్పటిమతో, అంబేద్కర్ సమ కాలికుడుగా(16 సంవత్స రాల తేడాతో) దళిత హక్కుల పరిరక్షణలో భుజం కలిపి తనదైన కోణంలో దళితోద్ధార కుడుగా పేరొందిన జగ్జీవన్‌రామ్ ఏనాడూ ఎవ్వరికీ తలవంచని వ్యక్తిత్వంతో చివరికంటా నిలిచాడు. ఇందిరాగాంధీకి, కాంగ్రెసు విధేయుడైనప్పటికి ఏనాడు తలవంచలేదు. తన పదునైన విమర్శలను ఇందిరాగాంధీపై సైతం ఎక్కుపెట్టిన జగ్జీవన్‌రామ్ ఆనాడే ఆత్మగౌరవంతో తిరుగులేని ధిక్కారాన్ని ప్రదర్శించారు. వ్యంగ్యంతో కూడిన చమత్కారం అయన ప్రసంగాలకు రత్నాలద్దినట్టుంటాయన్న నెహ్రూ మాటలు అక్షర సత్యాలు. దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్ రామ్ సమానత్వం కోసం చివరికంటా పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారు.

ప్రజల మధ్య, ప్రజల కొరకు సేవ చేసిన ఆయన 1986 జూలై 6వ తేదీన ప్రజలకు శాశ్వతంగా దూరమయ్యారు. ఆయన లేకపోయిన కానీ ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు సజీవంగానే ఉన్నాయి. జాతీయ వాదిగా, అవిశ్రాంత కృషిసల్పిన దేశ నాయకునిగా మన గుండెల్లో పదిలంగా ఉన్నారన్నది సత్యం. 78 యేళ్ళ ఆయన జీవితంలో 52 ఏళ్ళ రాజకీయ జీవితం ఎంతో విశిష్టమైంది, విలువైంది నేటి తరాలు ఆదర్శవంతమైనదని చెప్పవచ్చు.

– కీర్తి పంచాది

# ఎన్నికల్ని బహిష్కరిస్తున్నాం

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీలో లేం

ఎన్నికలంటే భయం లేదు, కానీ పోటీకి దూరంగా ఉంటాం

కొత్త ఎస్ఈసీకి ఎన్నికలు పెట్టే అర్హత ఉందా?: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు

అమరావతి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము పోటీలో లేమని ప్రజలు గమనించాలని కోరారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలంటే భయం లేదని కానీ ప్రస్తుత పరిస్థితుల్లో తమకు బహిష్కరించడం తప్ప వేరే మార్గం లేదని చెప్పారు. పార్టీ 40 ఏళ్ల చరిత్రలో తొలిసారి ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవాల్సివచ్చిందన్నారు. పంచాయతీ ఎన్నికల్ని నాలుగు దశల్లో పెట్టారని, ఈ ఎన్నికల్ని ఒకేదశలో ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. కొత్తగా వచ్చిన ఎస్ఈసీ ఉదయం బాధ్యతలు తీసుకుని సాయంత్రం నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటన్నారు. అసలు ఎన్నికలు పెట్టే అర్హత కొత్త ఎస్ఈసీకి ఉందా అని ప్రశ్నించారు.

ఎస్ఈసీ రబ్బర్ స్టాంపుగా మారారని, సీఎం ఏం చెబితే అది చేస్తున్నారని ఆరోపించారు. సీఎంకు సలహాదారుగా పనిచేసిన వ్యక్తిని ఎస్ఈసీగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికలకు ముందే సీఎం, మంత్రులు 8వ తేదీన పోలింగ్, 10న కౌంటింగ్ జరుగుతాయని స్టేట్‌మెంట్లు ఇచ్చారని విమర్శించారు. ఎన్నికల నోటిఫికేషన్ తర్వాత అఖిలపక్ష సమావేశానికి పిలిచారని, ముందురోజు 11 గంటలకు మీటింగ్ అని ఆరోజు రాత్రే నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమని చెప్పారు. అఖిలపక్షాలను పిలిచి ముందే నోటిఫికేషన్ ఎందుకిచ్చారో సమాధానం చెప్పాలన్నారు. హైకోర్టు రిటైర్డ్ జడ్జిని ఎస్ఈసీ చేస్తామన్నారని, అది ఏమైందని ప్రశ్నించారు. కరోనా ఉంది ఎన్నికలు వద్దన్న ప్రభుత్వం, కరోనా సెకండ్ వేవ్ ఉన్న సమయంలో అర్జెంట్‌గా ఎన్నికలెందుకు పెడుతుందో చెప్పాలన్నారు. దొంగ, పోలీస్ కలిస్తే ఏం అవుతుందో, ఇప్పుడు అదే అవుతోందని విమర్శించారు. ఈ ఎన్నికలు సజావుగా, స్వేచ్ఛాయుతంగా జరుగుతాయనే నమ్మకం లేదన్నారు.

ఎన్నికల బహిష్కరణ పట్ల బాధ, ఆవేదన ఉన్నా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకే కఠిన నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. గతంలో జయలలిత, జ్యోతిబసు వంటి నేతలు కూడా స్థానిక ఎన్నికలను బహిష్కరించారన్నారు. రౌడీయిజంతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని, వలంటీర్లు బెదిరించి ఓట్లు వేయించుకున్నారని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఫార్స్‌గా తయారయ్యాయన్నారు. వైఎస్సార్‌సీపీ అక్రమాలపై జాతీయస్థాయిలో పోరాడతామన్నారు. దౌర్జన్యాలు, అక్రమాలతో బలవంతపు ఏకగ్రీవాలు జరిగాయని, పోటీచేస్తామనే అభ్యర్థులను పోలీసులు బెదిరించారని ఆరోపించారు.

అప్రజాస్వామిక నిర్ణయాల్లో భాగస్వాములం కాలేమన్నారు. బలవంతపు, అక్రమ ఏకగ్రీవాలపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. ఈ ఎన్నికలపై కొత్త నోటిఫికేషన్ ఇవ్వమని అడిగామని, అది ఇస్తే పోటీకి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణ అప్రజాస్వామికమని హైకోర్టులో పిటిషన్ వేశామని, శనివారం విచారణ జరుగుతుందని తెలిపారు. అవసరమైతే దీనిపై సుప్రీంకోర్టుకు వెళతామని, కలిసి వచ్చే పార్టీలతో కలిసి పోరాడతామని చెప్పారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆయన కుమార్తె సునీతారెడ్డి అడిగిన ప్రశ్నలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

పొలిట్‌బ్యూరో సమావేశం

అంతకుముందు టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఎన్నికల్ని బహిష్కరించాలని అప్పటికే తీసుకున్న నిర్ణయాన్ని సమావేశంలో చర్చకు పెట్టి చంద్రబాబు అందరితో ఉపన్యాసాలు చెప్పించారు. ఆ తర్వాత దాన్ని పొలిట్‌బ్యూరో నిర్ణయంగా చంద్రబాబు మీడియా సమావేశంలో వెల్లడించారు.

# నైపుణ్య శిక్షణకు మైక్రోసాఫ్ట్

**నైపుణ్య శిక్షణకు మైక్రోసాఫ్ట్**

**త్వరలో రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం**

**ఏటా 1.60 లక్షల మంది విద్యార్థులకు తర్ఫీదు**

**ఆరు ప్రధాన రంగాల్లో టెక్నాలజీ వినియోగ పెంపుపై ప్రత్యేక దృష్టి**

**ఐటీ సీఎక్స్‌వో సదస్సులో వివిధ శాఖల కార్యదర్శులు**

అమరావతి: విద్యార్థి దశ నుంచే నైపుణ్య శిక్షణను అందించాలన్న సీఎం వైఎస్ జగన్ ఆశయాలకు అనుగుణంగా అందులో భాగస్వామ్యం కావడానికి ఐటీ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ ముందుకొచ్చింది. ఈ మేరకు ఆ సంస్థతో త్వరలో ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఉన్నత విద్యాశాఖ) సతీష్‌చంద్ర వెల్లడించారు. ఐటీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సీఎక్స్‌వో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నైపుణ్య శిక్షణకు సంబంధించి ఇప్పటికే మైక్రోసాఫ్ట్‌తో పలుమార్లు చర్చలు జరిపామని.. శిక్షణ అందించే కోర్సులను కూడా గుర్తించినట్లు తెలిపారు. సాధారణ రుసుముతో ఏటా 1.60 లక్షల మంది డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రాన్ని పెట్టుబడుల స్వర్గధామంగా తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగంగా పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకోసమే డిగ్రీ సిలబస్‌ను నాలుగేళ్లకు మార్చడమే కాక 10 నెలల ఇంటర్న్‌షిప్‌ను తప్పనిసరి చేసినట్లు సతీష్‌చంద్ర తెలిపారు.

అంతకుముందు.. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర ఐటి శాఖ కార్యదర్శి జి. జయలక్ష్మి మాట్లాడుతూ.. వ్యవసాయం, విద్య, వైద్య, స్మార్ట్ సిటీ వంటి ఆరు ప్రధాన రంగాలతో ఐటి అనుసంధానం ద్వారా మరిన్ని ఉపాధి అవకాశాలు పెంచుకోగలుగుతామన్నారు. అలాగే, కోవిడ్ తర్వాత వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం పెరుగుతోందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ఈ సమ్మేళనం ద్వారా వ్యక్తమయ్యే అభిప్రాయాలతో కొత్త పాలసీ రూపొందించుకుని ముందుకు వెళ్తామన్నారు. వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రధాన ఆదాయ వనరు అయిన వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఐటీ వినియోగాన్ని పెంచామని చెప్పారు. రాష్ట్రంలోని 10 వేలకు పైగా రైతుభరోసా కేంద్రాల్లో ఏర్పాటుచేసిన కియోస్క్‌లే ఇందుకు ఉదాహరణ అన్నారు. ఈ-క్రాపింగ్, మార్కెటింగ్ వంటి వాటిల్లో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఖర్చులను తగ్గిస్తున్నామని.. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యయం తగ్గి రైతులకు లాభాలు పెరిగే అవకాశం ఉందన్నారు.



కాంటాక్ట్‌లెస్ టెక్నాలజీపై అందరి దృష్టి

ఇదిలా ఉంటే.. కరోనాతో కాంటాక్ట్‌లెస్ టెక్నాలజీపై అందరి దృష్టిపడిందని, ఆఫీసుకు వెళ్లకుండానే ఐటి టెక్నాలజీతో ఎక్కడి నుంచైనా పనిచేసే వెసులుబాటుకు అందరూ ఆకర్షితులవుతున్నారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి అన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వున్న మానవ వనరులను వినియోగించుకుని సాంకేతికంగా వారిలో నైపుణ్యాన్ని పెంచగలిగితే ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆమె తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం, తిరుపతి, విశాఖల్లో ఐటీ కాన్సెప్ట్ సిటీలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అబ్బయ్యచౌదరి, చెవిరెడ్డి భాస్కరరెడ్డి కూడా ప్రసంగించగా.. 63 కంపెనీల సీఈవోలు, ఎండీలు పాల్గొన్నారు.

For all your DTP design work call 9440662699


RAJADHANI CLASSFIED Ad. Call 9440662699 rajadhanivartalu.com

**EDUCATION**

- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్ మంగళగిరి, 08645-246878
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 9951066705
- ఎయిమ్స్ హాస్పిటల్ మంగళగిరి 94930657
- విట్ యూనివర్సిటీ ఏపీ ఐనవోలు 0863-2370444
- SRM University AP, Neerukonda, 0863-2429299
- Kallam Engineering College, Guntur 0863-2119726

**VENDORS**

- YSR Bahujana Sankchema Sangham, 6305479394
- సాగర్ బోర్ వెల్స్ ప్రో.మల్లవరపు రమేష్ బాబు మంగళగిరి, 7881075683, 9652246869
- Ravikant , IT consulting 9908188454
- Divya Wedding Cards Vijayawada, 0866-2479651
- Films-direction Firoz, 9246400125
- Video Shooting Hareesh, 9666643567
- NRI Insurence needs call Naveen at 6305479394
- Galisa S Real Estate Amaravati, 7288851163
- Madhu Graphics Designer Hyderabad 6303728907
- Ecommerce Consulting call Naveen, 9008640610

**HOSPITALS**

- Chintaluru Ayurvedam Dr.D.Vishwanath Visakhapatnam, 9032990138
- డా. రహీమ్ బాషా హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం,గుంటూరు జిల్లా 8008685824
- అష్రఫ్ మెటర్నిటీ, ఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, డా.యం.ఎ.రెహమాన్ విజయవాడ 0866-2475087
- Sastry Balm Ayur-Mangalagiri 7999959999
- Nuface Clinic Dr.Mehboob Shaik 9849122788
- A.Yesubabu Newcity Limb Ctr, Guntur

**INSTITUTIONS**

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్, 9394139239, 8143444459
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్ 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ,మంగళగిరి info@ivis.net, 040-40038590
- APSSDC Helpline Tadepalli 8004252422
- ChaitanyaG.G. Bank Rayapudi, Guntur Dt. 08645-244266
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం 0866-2452129
- APNRT Helpline,Tadepalli 0863-2340678
- USA Smartdeals Gloves,masks, 2489965595
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్, మంగళగిరి 9959308664
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్ , మంగళగిరి, 08645-234002
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు, మంగళగిరి 789998999
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ 08645-275239
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి 994860855
- Digital Exponents, Kishore Reddy; 7793903754 digitalexponents.in

**CHARITABLE**

- Immanuel Church, Inavolu 9866777439
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999
- Santiduta ministries Mangalagiri, 9110521321
- Gnanandam,Inavolu Church, 8790878542
- SriSarada Peetham Visakhapatnam, 0891-2763332
- యస్.బాలాజీ గుప్తా అధ్యక్షులు గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం, 9848129054
- Design-Efliers & Letters

Call Ram 9182147451

**పెళ్లి పందిరి**

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్
  అన్ని కులాల వారికీ వివాహ సంబంధముల కొరకు, సంప్రదించండి విజయవాడ - 985394613

RAJADHANIVARTALU.COM 9440662699

FACEBOOK.COM/RAJADHANIVARTALUDILY

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu Call us: 94406 62699

NANI SWEETS MANGALAGIRI 8374220220 9989229799


## 22న కేబినెట్ సమావేశం

అమరావతి: సీఎం జగన్ అధ్యక్షతన 22వ తేదీ ఉదయం 11 గంటలకు సచివాలయం మొదటి భవనంలో కేబినెట్ సమావేశం జరగనుంది.

కేబినెట్‌లోకి తీసుకువెళ్లాల్సిన అంశాలకు సంబంధించిన మెమోరాండమ్‌లను 19వ తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా సాధారణ పరిపాలనశాఖ కేబినెట్ విభాగానికి పంపించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ శుక్రవారం అన్ని శాఖలను ఆదేశించారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు..



**తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రులు**

నెల్లూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని మంత్రులు అన్నారు. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా జిల్లాలోని చిట్టమూరు మండలం కొత్త గుంట, గూడూరు నియోజకవర్గం పరిధిలో వాకాడు మండలం కేంద్రంలో ఆదివారం జరిగిన బహిరంగ సభల్లో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణ స్వామి, అనిల్‌కుమార్ యాదవ్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, రాజమండ్రి ఎంపీ భరత్ తదితరులు పాల్గొన్నారు.

**95 శాతానికి పైగా హామీలు అమలు..**

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, అర్హులందరికీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని.. ఇప్పటికే 95 శాతానికి పైగా హామీలు అమలు చేశామని పేర్కొన్నారు. 90 శాతం ఓటింగ్ జరిగిన గ్రామానికి ప్రత్యేక పారితోషికం అందజేస్తామని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

**భారీ మెజార్టీతో గెలిపించాలి..**

మంత్రి అనిల్‌కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో రెండో పంటకు నీళ్లిస్తామని తెలిపారు. అమ్మ ఒడి పథకం ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందన్నారు. డా.గురుమూర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**ఎస్సీలను చంద్రబాబు అవమానించారు..**

డిప్యూటీ సీఎం నారాయణ స్వామి మాట్లాడుతూ, వేషాలు వేసే పవన్‌తో ఉపఎన్నికలో ప్రచారం చేయిస్తున్నారని ఎద్దేవా చేశారు. పవన్ కల్యాణ్.. చంద్రబాబును బీజేపీలో చేర్చే కార్యక్రమం చేస్తున్నారని దుయ్యబట్టారు. గూడూరు నుంచి వైఎస్సార్‌సీపీకి లక్ష మెజార్టీ రావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎస్సీలను చంద్రబాబు అవమానించారన్నారు.

**ఆ ఘనత వైఎస్ జగన్‌దే..**

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దేనని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. గూడూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్‌సీపీకి లక్ష మెజారిటీ రావాలని వైవీ సుబ్బారెడ్డి కోరారు.

**చంద్రబాబు చాప్టర్ ముగిసింది..**

చంద్రబాబు చాప్టర్ ముగిసిందని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకే టీడీపీ అసత్య ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ, ఏపీలో సీఎం వైఎస్ జగన్ కొత్త ఒరవడి తీసుకొచ్చారన్నారు. బడుగు బలహీనవర్గాలకు సీఎం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని మార్గాని భరత్ పేర్కొన్నారు.

## రాజధాని లో సైబర్ దొంగలు !?

- ఆన్లైన్ బెట్టింగ్ యాప్ తో మోసం,
- రెట్టింపు డబ్బు వస్తుందని ఆశ చూపి ఊబిలో దించున్న వైనం,
- ఒకసారి ఇందులో పెట్టుబడి పెట్టామో ఇక ఇరుకున్నట్లే,బయటకు రాలేక పోయిన డబ్బు కొరకు మరలా అప్పులు చేసి జమచేస్తున్న ఆశవాహులు,
- మోసగాళ్ల అకౌంట్ లో డబ్బులు వేసి తాళం వారిచేతికే ఇచ్చి లాభం కోసం ఎదురుచూస్తూ మోసపోతున్నారు,
- తుళ్లూరు, తాడికొండ మండలాలలో ఎక్కువగా ఆకర్షితులయ్యి లబోదిబోమంటున్న యువకులు,
- చేతివృత్తులు, చిన్న చిన్న వ్యాపారస్తులు,మధ్యతరగతి వారిని ఇందులోకి లాగుతున్న మోసగాళ్ల ముఠా.
- ఈ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో లేదు - Bett11 app
- ఆన్లైన్ **డబ్బు** మత్తులో నేటి యువత

**రాజధాని వార్తలు, డెస్క్:** ఆన్లైన్ మోసగాళ్లను నమ్మవద్దని ప్రభుత్వం, పోలీస్ వారు, సైబర్ పోలీస్ లు సైతం వాచ్చరిస్తున్నా,సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని చాలామంది మోసపోతున్నారు. ఎవరూ ఎవరికి రూపాయి ఉచితంగా ఇవ్వరు. అకౌంట్ లో మినిమం 10,000 జమ చేసి కంప్యూటర్ ఆడుతుంటే మనకు డబ్బులు ఎలా వస్తాయో ఆలోచించుకోవాలి. ముందు మనకు పావలా ఇచ్చి తరువాత మన డబ్బులు అప్పలంగా దోచేస్తుంటే నిస్సహాయ స్థితిలో చూస్తూ ఉండటమే కదా.

డబ్బులు ఊరికే రావు అని పాపం గుండాయన రోజు యాడ్స్ లో చెబుతుంటే మనం కొంచెం బుర్రపెట్టి ఆలోచించకపోతే ఎలా.. దయచేసి ఇటువంటి %శీఅశ్రీఱఅవ% మోసగాళ్ల వలలో చిక్కుకోవద్దని మనవి.ఇక నైనా జాగ్రత్త పడండి, తొందరపడి వారి అకౌంట్ లో డబ్బులు వేయవద్దు, డబ్బులు పోతున్నాయన్న ఆవేశంలో ఇంకా అప్పులు చేసి వారి కి మన అకౌంట్ వివరాలు ఇవ్వవద్దు. కావున మేల్కొనండి. ఇ app play store లో కూడా లేదు. మిమ్మల్ని కావాలని ఎవరో ఇరికిస్తున్నారు, మీ డబ్బులు స్వాహా చేసేదాక వదలరు. ఈ ఆప్ వలన మీతోపాటు మీకు తెలీకుండా ఎందరో యువకులు అత్యాసకు పోయి బాధపడుతున్నారు. కావున దీని నుండి మీరందరూ బయటపడాలని సైబర్ నెరగాళ్లకు దూరంగా ఉ oదాలని విజ్ఞప్తి.

రాజధాని వీక్లి దృష్టికి రావటంతో ప్రజలను అప్రమత్తంగా ఉంచే ప్రయత్నంలో భాగంగా ఇది ప్రచురించడం జరిగింది.

## 'సోలార్ సెల్స్'పై సరికొత్త పరిశోధన

. ధరించే దుస్తుల నుంచే మొబైల్ చార్జింగ్

. డీఎస్టీ నుంచి రూ.17.82 లక్షల గ్రాంట్ విడుదల


ప్రొఫెసర్ మహేశ్ రవ్వా


ప్రొఫెసర్ రంజిత్

అమరావతి: ఏపీ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయానికి చెందిన ఇద్దరు ప్రొఫెసర్లకు కేంద్ర ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ సహకారంతో నడుస్తోన్న నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ (ఎన్ఎస్ఎం) నుంచి రెండు ప్రతిష్టాత్మక పరిశోధనా ప్రాజెక్టులు లభించాయి. రెండేళ్ల కాలవ్యవధిలో పరిశోధనా ప్రాజెక్టులను పూర్తి చేయాలని సూచిస్తూ రెండు ప్రాజెక్టులకూ కలిపి డీఎస్టీ రూ. 47.92 లక్షలు విడుదల చేసింది. ఫిజిక్స్ ప్రొఫెసర్ రంజిత్ తాపా, కెమిస్ట్రీ ప్రొఫెసర్ మహేశ్ కుమార్ రవ్వాలు వీటిని దక్కించుకున్నారు.యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు ఓ ప్రకటనలో వివరాలను వెల్లడించారు.

ప్రస్తుతం దేశీయంగా వాణిజ్య విద్యుత్తు అవసరాలకు వినియోగిస్తున్న సోలార్ సెల్స్ హెవీగా ఉంటాయి. వీటి అమరిక ఖర్చుతో కూడుకున్న పని. అయితే బరువు తక్కువగా, సౌకర్యవంతంగా, తక్కువ ధరకే లభించే ఆర్గానిక్ సోలార్ సెల్స్ ను అభివృద్ధి చేయడం ద్వారా బహుళ ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చని ప్రొఫెసర్ మహేశ్ రవ్వా తన సరికొత్త పరిశోధన ద్వారా తెలియజేస్తున్నారని ఆచార్య నారాయణరావు ప్రకటనలో పేర్కొన్నారు. మనం ధరించే దుస్తుల పైనే లైట్ వెయిట్ ఆర్గానిక్ సోలార్ సెలను అమర్చడం ద్వారా భవిష్యత్తులో మొబైల్ కనెక్షన్, ఛార్జింగ్ వంటి అవసరాలు తీరడంతో పాటు వివిధ రకాల సేవలు అందుబాటులోకి వస్తాయి. కంప్యూటర్ సిమ్యులేషన్స్ ద్వారా ఆర్గానిక్ సోలార్ సెలను అభివృద్ధి చేయొచ్చని ఆయన పేర్కొన్నారు. ఇందుకోసం ఎన్ఎస్ఎం తొలి ఏడాది కింద రూ.19.82 లక్షల గ్రాంటు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

**కర్బన కేటలిస్ట్ అభివృద్ధికి రూ.28 లక్షలు...**

గ్రీన్ హౌస్ గ్యాస్ గా పిలవబడే కార్బన్ డైయాక్సైడ్ వాతావరణ మార్పులు, పర్యావరణ సమతుల్యతపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతుంది. ఈ నేపథ్యంలో ఇథిలీన్, ఇథనాల్ వంటి కర్బన్ ఉత్పత్తుల తయారీలో సమయంలో కార్బన్ డైయాక్సైడ్ ఎక్కువ మొత్తంలో విడుదల కాకుండా సరికొత్త కేటలిస్టు అభివృద్ధి చేయాలన్నదే ప్రొఫెసర్ రంజిత్ తాపా పరిశోధనగా ప్రో.వీసీ.ఆచార్య నారాయణరావు పేర్కొన్నారు.

ప్రతిష్టాత్మక డీఎస్టీ ప్రాజెక్టులను దక్కించుకున్న ప్రొఫెసర్లు రంజిత్ తాపా, మహేశ్ రవ్వాలకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎస్ రావు, వైస్ ఛాన్సలర్ ఆచార్య డి నారాయణరావులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో పరిశోధనలకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించడం జరిగిందన్నారు.

SRM University, AP - Andhra Prades srmap.edu.in

when you go out always wear MASK - RV

# మళ్లీ పోటీ చేస్తున్నా...

●ఎన్నికల వాగ్దానాలు నెరవేరుస్తా...

●టెక్నికల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటానన్న - బాబ్జి

**రాజధాని వార్తలు, విజయవాడ:** ఆటోమొబైల్ టెక్నీషియన్స్ అసోసియేషన్ (ఏ.టి.ఏ) అధ్యక్షుడిగా ఆటోనగర్ కార్మికులకు కోసం అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నందున ఈ నెల ఏప్రిల్ 7న జరగనున్న ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయాల్సిందని అసోసియేషన్ కోరడంతో పోటీ చేస్తున్నానని రాజనాల వేంకట రమణారావు (బాబ్జి ) తెలిపారు. లారీ ఫీల్డుకు చెందిన మా నాన్న ఆంజనేయులుకు 1966లో అప్పటి ప్రభుత్వం లారీ షెడ్డుకోసం ఆయనకు చిన్న ప్లాటును కేటాయించిందని, ఆర్థికంగా వెలుసుబాటులేక ఇంజనీరింగ్ చదువును ఆపేసి, నాన్నకు చేదోడు వాదోడిగా ఉండటంతో ఇక్కడి సమస్యలపై అవగాహన ఉందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలతో ఆటోనగర్ లో టెక్నీషియన్ల అసోసియేషన్ను గుర్తింపు తెచ్చామని, సాంకేతిక సమస్యలను పరిష్కరించడంలో ముందున్నానన్నారు.

అసోసియేషన్ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, జనరల్ బాడీ సమావేశంలో సమస్యల సాధనకు కృషి చేస్తున్నానన్నారు. టెక్నీషియన్ల సమస్యలపై పోరాడటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని బాబ్జి తెలిపారు.

విజయవాడ ఆటోనగర్ను ప్రభుత్వం అత్యున్నంతంగా తీర్చిదిద్దటానికి కృషి చేస్తోందని, అందులో భాగంగా టెక్నికల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని బాబ్జి తెలిపారు.

కుల,మతాలకు అతీతంగా వర్కర్లంతా కలసిమెలని ఉండటానికి స్నేహ వాతావరణం కల్పిస్తున్నామన్నారు


రాజనాల వేంకట రమణారావు (బాబ్జి)

9394139239

To reach 1 lakh uses call at 9440662699
rajadhanivartalu.com

## దాదాపు 5 వేల విద్యార్థులకు ఆగి పోయిన ఫీజు రీయింబర్స్ మెంట్

◆ ఫీజు రీయింబర్స్ మెంట్ - 2019-2020 సం.లో అర్హులైన విద్యార్థులకు ఫీజు పడలేదు

◆ఫీజు చెల్లించక పోతే పరీక్షలు వ్రాయ నివ్వ మంటున్న కళాశాలల యాజమాన్యం

◆ఒత్తిడిలో విద్యార్థులు, తల్లి దండ్రులు

రాజధాని వార్తలు, డెస్క్: జగనన్న విద్యా దీవెన (జీఎఐ) 2019-2020 వ. సంవత్సరంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్ మెంట్ కొరకు అబ్జెక్షన్స్ వచ్చినప్పుడు సంబంధిత అర్హతా ధ్రువ పాత్రలను వార్డు సచివాలయంలోని ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ద్వారా ప్రభుత్వ వెబ్ సైట్స్ లో ఆమోదం కొరకు అప్లోడ్ చేశారు. సంబంధిత ఎంపిడివో లేక కమీషనర్ వీటిని ఆమోదం చేయవలసి ఉంది. కారణాలేమో కానీ (కోవిడ్ లేక మరి ఏదయినా ) సంబంధిత అధికారులు వీటిని అప్రోవల్ చేయలేదు. అవి పెండింగ్ లో ఉన్నాయి. దాంతో అర్హులైన విద్యార్థులకు (ఇంజనీరింగ్, ఆర్ట్స్ డిగ్రీ విద్యార్థులు) దాంతో 2020 లో ఫీజు రీయింబర్స్ మెంట్ పడలేదు.

పై విద్యార్థులకు జగనన్న విద్యా దీవెన ఆన్లైన్లో ఆమోదం చేయాలనీ ప్రయత్నించిన గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వెబ్సైట్ అందుబాటులో లేదని ప్రభుత్వం వెబ్సైటు అందుబాటులో ఉంచితే ఆమోదం చేస్తామని విద్యార్థులకు తెలుపుతున్నారు. ప్రభుత్వం వెబ్సైట్ ఓపెన్ చేస్తే విద్యార్థుందరికీ (గుంటూరులో 82, రాష్ట్రం మొత్తం మీద 5000 మందికి విద్యార్థులకు) అప్రూవల్ చేస్తామని ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ వేసినప్పుడు ( ఏప్రిల్ 16-2021) వారికీ కూడా ఫీజు రీయింబర్స్మెంట్ పడుతుందని అధికారులు తెలిపారు.

**కళాశాలల యాజమాన్యం** - ఈ విషయమై కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు సూచించి సదరు ఫీజును ఇవ్వమని లేక ప్రభుత్వం నుంచి ఫీజు పడే విధంగా ఆధారాలను చూపమని విద్యార్థులపై విపరీతమైన ఒత్తిడి తెస్తున్నారు. కొన్ని కళాశాలల్లోనైతే పరీక్షలకు హాల్ టికెట్స్ ఇవ్వబోమని ఫీజు చెల్లిస్తేనే లేక చెల్లిస్తామని తల్లిదండ్రులు అగ్రిమెంట్ వ్రాస్తేగాని హాల్లటికెట్స్ ఇవ్వటంలేదు.

అయితే సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నత అధికారులేమో ఇప్పుడు 2019-2020 సం. కు సంబంధించిన వెబ్సైట్ ను ఓపెన్ చేయటం వీలు కాదనిచెప్పుతున్నారు. మరి అర్హత ఉన్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ప్రభుత్వం ఇవ్వకపోతే ఎలా? ఒక వైపేమో అర్హత ఉన్న ప్రతి లబ్ది దారునికి ప్రభుత్వం ఆదుకుంటుందని, అర్హులు తప్పకుండ సంక్షేమ పధకానికి సంభందించిన అధికారులను సంప్రదించాలని ముఖ్యమంత్రి పలు మార్లు చెప్పటం ప్రసార మాధ్యమాల ద్వారా చూస్తున్నాం. మరి ఆ దిశగా సత్వరమే సాంఘిక సంక్షేమ శాఖ, విద్యా ,మైనార్టీ శాఖల అధికారులు పరిశీలన చేసి, ప్రయత్నిస్తే విద్యార్థులకు మేలు జరుగుతుంది. లేకుంటే ఈ విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకమే !

### ఆదుకోమన్న అభిమానికి కాజల్ ఆర్థిక సాయం

పెళ్లయ్యాక కూడా ఫుల్ స్పీడు మీద సినిమాలు చేస్తోంది కాజల్ అగర్వాల్. ప్రస్తుతం కట్టడానికి డబ్బులు లేక బాధపడుతున్న విద్యార్థినిని సకాలంలో ఆదుకుందట ఈ భామ.



మెగాస్టార్ చిరంజీవితో 'ఆచార్య'లో ఆడిపాడుతున్న ఈ భామ తాజాగా ఓ యువతికి ఆర్థిక సాయం చేసినట్లు ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. కాలేజీ ఫీజు

ఈమేరకు ఆమె గూగుల్ పేలో డబ్బులు పంపించిన స్క్రీన్షాట్లతో పాటు సదరు విద్యార్థిని ట్వీట్ను షేర్ చేస్తున్నారు కాజల్ ఫ్యాన్స్.

# రాజకీయ పార్టీలు రాష్ట్ర భవిష్యత్తు తిరుపతి లోక్సభ స్థానం వేదికగా...

తిరుపతి లోక్సభ జనవాహిని పార్టీ అభ్యర్థి గా పోటీ చేయుచున్న గుడిమళ్ల బాబు మాటల్లో -

**1.ప్రత్యేక హోదా ప్రతిపత్తి:** ప్రత్యేక హోదా ప్రతిపత్తి, రాష్ట్ర విభజన బిల్లు పార్లమెంట్లో చర్చ జరిగేటప్పుడు ప్రత్యేక హోదా ప్రతిపత్తి ని నాటి ప్రధానమంత్రి గౌరవ మన్మోహన్ సింగ్ ప్రకటించారు. కానీ దురదృష్టవశాత్తు 7 సంవత్సరముల కాలము ముగిసినప్పటికీ దాని జాడ లేదు. రాష్ట్రంలో పాలక, ప్రతిపక్షంలో ఉన్నటువంటి పార్టీలు నాడు నేడు అవే. మేము మెడలు వంచుతాం. మాకు 25 లోక్సభ స్థానాలు ప్రజలు ఇస్తే అని, కానీ మాటల గారడీతో ప్రజలను మభ్య పెడుతూ, మోసం చేస్తూ భ్రమ పెడుతున్నాయి. ఇటీవల పాండిచ్చేరి ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేసిన బిజెపి పార్టీ ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రతిపత్తిని పొందుపరిచింది.

**2అమరావతి:** రాజధాని అమరావతిలో వేల ఎకరాలు సమీకరించి, వేల కోట్లు వెచ్చించి అనేక బహుళ అంతస్తుల భవనాల కొరకు నిర్మాణం చేస్తే, రాజధాని ఏర్పాటుపై చర్చ అసెంబ్లీలో కొనసాగుతున్నప్పుడు నేటి పాలకపక్షం అధినేత, నాటి ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఆమోదం తెలపడం మనకు గుర్తులేదు అనుకున్నారేమో!? రాజధానిని మూడు ముక్కలు చేయడంలో ఎవరి స్వార్థ ప్రయోజనాలు దాగి ఉ న్నాయో గమనించాలి.

**3 పోలవరం:** పోలవరం జాతీయ ప్రాజెక్టు అని చెప్పినప్పటికీ రాష్ట్రానికి సంబంధించిన పాలక పక్షాలు,కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ దాని నిర్మాణంలో జరుగుతున్నటువంటి ఆలస్యాన్ని దానికి సంబంధించిన ఖర్చులు కేంద్ర ప్రభుత్వం నుంచి తెప్పించడంలో ఎందుకు వైఫల్యం చెందుతున్నారు.

**4 విశాఖ ఉక్కు:** విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో తెలుగు వారందరూ ఉద్యమం ద్వారా సాధించుకున్న విశాఖపట్నం ఫ్యాక్టరీ నడి బజారులో అమ్మ చూపితే తగిన విధంగా ప్రతిఘటన లేకపోవడం దురదృష్టకరం.

**5 తిరుపతి:** తిరుపతి ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఒక గొప్ప ఆధ్యాత్మిక నగరం. ఈ ఆలయ సముదాయాలకు ఎందరో ఇలవేల్పులకు నెలవులు. కులమతాలకు, ప్రాంతాలకు, కాలానికి అతీతంగా ప్రపంచం నలుమూలల నుంచి సందర్శకులు విచ్చేయడం తెలుగు వారిగా మనమందరం సంతోషించాల్సిన విషయం.అటువంటి తిరుమల ప్రాశస్త్యం మసకబారుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు.

ఇటీవల రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన ఒక పార్టీకి చిరునామా కరువైపోయింది. ప్రతిపక్షంలో ఉండి నేడు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్దలు ఈ 13 జిల్లాల అవశేష ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఎందుకు కక్ష కట్టారో! వివరించవలసినదిగా వాళ్లను నిలదీస్తున్నాం.

పై సమస్యలన్నింటికీ పరిష్కారం కనుగొనే దిశగా జనవాహిని పార్టీ మీ ముందుకు వస్తోంది... ఆదరించండి. మా అభ్యర్థి గుడిమళ్ల బాబు ను అఖండ మెజారిటీతో గెలిపించండి.

జనవాహిని పార్టీ

మన లక్ష్యం ఉచిత విద్య వైద్యం నీరు

ఎలక్షన్ సింబల్ ఆల్మీరా





GUDIMALLA BABU

Party : Jana Vaahini Party
Status : Accepted
State : Andhra Pradesh
Constituency : Tirupati

**గుడిమళ్ల బాబు**

**తిరుపతి లోక్సభ జనవాహిని పార్టీ అభ్యర్థి**

**89851 51729**

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com